క్లుప్తంగా

రెండు రోజులు నీటి సరఫరాకు అంతరాయం

ఇబ్రహీంపట్నం: మిషన్ భగీరథ గౌరీదేవిపల్లి 2500 కేడబ్ల్యూ పంపు హౌజ్ మెయింటనెన్స్‌లో భాగంగా ఇబ్రహీంపట్నం మండల పరిధిలో శుక్ర, శనివారాల్లో నీటి సరఫరాకు అంతరాయం కలగనుందని మున్సిపాలిటీ నీటి పంపిణీ విభాగం అధికారి బాబురావు తెలిపారు. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

త్వరలో 'విశ్వకర్మ' ఆలయ నిర్మాణ పనులు

ఆమనగల్లు: పట్టణంలోని బ్రహ్మగిరి కొండపై స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన విశ్వకర్మ దేవాలయ నిర్మాణ పనులను త్వరలో ప్రారంభిస్తామని ఆ సంఘం అధ్యక్షుడు కాసోజు రాము తెలిపారు. గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం సభ్యులు, దాతల సహకారంతో ఆలయ నిర్మాణం చేపడుతున్నామని, ఇందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి రవికిరణ్, కోశాధికారి జగదీశ్వర చారి, నాయకులు వివేకానంద చారి, రామాచారి, బ్రహ్మం, మధుసూదన చారి, శ్రీనివాస చారి, సాంబమూర్తి, సుభాష్, వెంకటేశ్, అనిల్‌కుమార్, రామకృష్ణ, గగన్, వెంకట చారి పాల్గొన్నారు.

కార్పొరేట్ విధానాలను అడ్డుకుందాం

తలకొండపల్లి: కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ విధానాలను అడ్డుకోవాలని సీపీఎం నాయకులు పిలుపునిచ్చారు. స్వాతంత్య్ర ఉద్యమ స్ఫూర్తితో బుధవారం రాత్రి మండల పరిధి ఖానాపూర్‌లో రైతు, కార్మిక, కర్షక మైత్రి వర్ధిల్లాలని నినదిస్తూ సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో ప్రజా సంఘాలు కొవ్వొత్తులతో ర్యాలీ తీశారు. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాన వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ, జిల్లా అధ్యక్షుడు భాస్కర్, ఆంజనేయులు, ఆమనగల్లు ఏరియా కన్వీనర్ పెంటయ్య, కుర్మయ్య, శివ శంకర్ పాల్గొన్నారు.

రేషన్ దుకాణం ప్రారంభం



ప్రారంభోత్సవంలో చైర్ పర్సన్ తదితరులు

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి రాగన్నగూడలోని పాటిగూడలో గురువారం రేషన్ దుకాణం సబ్ డివిజన్‌ను మున్సిపల్ చైర్ పర్సన్ మల్‌రెడ్డి అనురాధ, కౌన్సిలర్ కుంట ఉదయశ్రీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నిత్యవసరాల దుకాణం రాగన్నగూడ గ్రామంలో ఉండటం వలన.. సాగర్ రహదారిని దాటాల్సి వచ్చేదని, దీని వలన గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగాయని తెలిపారు. స్థానికంగా ఏర్పాటు చేయడంతో లబ్ధిదారులకు సౌకర్యంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ భాగ్యమ్మ, నాయకులు గోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పెంటారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సత్కారం



విద్యార్థినులను సత్కరిస్తున్న కౌన్సిలర్ లక్ష్మణ్

ఆమనగల్లు: పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు సింధు, సానియాలను గురువారం కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ సత్కరించారు. అదే విధంగా ఇంటర్‌లో ప్రతిభ చూపిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మల్లేశ్, వరలక్ష్మి, శివ, పూజ, జ్యోతిలను ఎకనామిక్స్ లెక్చరర్ రవి సన్మానించారు. పాఠశాల కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి, ఉపాధ్యాయులు విద్యావతి, కరుణ, నాగసుందరి, కనకదుర్గ, వెంకటేశ్వరమ్మ, వినుతమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాలికల విద్యాభివృద్ధికి కృషి

మొయినాబాద్‌రూరల్: పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కెనరా బ్యాంక్ సంస్థ ద్వారా ఆర్థికసాయం అందిస్తున్నారని హిమాయత్‌నగర్ జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఆంజనేయులు, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ మహేశ్వరిలు అన్నారు. మండల పరిధి జిల్లా పరిషత్ పాఠశాలలో హిమాయత్‌నగర్ కెనరా బ్యాంక్ బ్రాంచ్ సౌజన్యంతో పాఠశాలలో చదువుతున్న 6,7,8,9,10 తరగతుల్లో ఎస్సీ,ఎస్టీ బాలికలు మొదటి మార్కులు సాధించిన వారికి ఏటా స్కాలర్‌షిప్ రూపంలో ఆర్థికసాయం అందిస్తారన్నారు. ఇందులో భాగంగా 6,7,8 తరగతి విద్యార్థులకు రూ.3వేలు, 9,10 తరగతుల వారికి రూ.5 వేల చొప్పున అందజేస్తారని తెలిపారు. విద్యార్థులకు పాస్‌బుక్‌తో పాటు చెక్కులను అందించడం అభినందనీయన్నారు.



కడ్తాల్‌లో.. విద్యార్థుల కవాతు



ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీ వద్ద జెండా ఎగరవేసిన చైర్మన్ నిరంజన్‌రెడ్డి, కమిషనర్ బాలకృష్ణ



ఇబ్రహీంపట్నం: డివిజన్ వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారి దివ్యజ్యోతి తదితరులు



హయత్‌నగర్: కుంట్లూర్ వార్డు కార్యాలయంలో..

సర్వం.. త్రివర్ణమయం

- ఘనంగా.. స్వాతంత్య్ర దినోత్సవం
- ఊరూవాడా రెపరెపలాడిన జాతీయ జెండాలు

స్వాతంత్య్ర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఊరూరా ముువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. వీధులు, రహదారులు త్రివర్ణ శోభితంగా మారాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో త్రివర్ణ పతాకాలను అధికారులు, ప్రజాప్రతినిధులు, నేతలు ఎగురవేశారు. అనంతరం స్వాతంత్య్ర పోరాట యోధుల సేవలను కొనియాడారు. ఆ మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు.

– సాక్షి, నెట్‌వర్క్



భరతమాత, ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణలో చిన్నారులు



కడ్తాల్: ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు



మంచాల: ఆరుట్ల ప్రభుత్వ పాఠశాలలో సుభాష్ చంద్రబోస్ వేషధారణలో చిన్నారులు



యాచారం: ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి తదితరులు



తుర్కయంజాల్: సహకార సంఘం కార్యాలయంలో.. టెస్కాబ్ వైస్ చైర్మన్ సత్తయ్య తదితరులు



తలకొండపల్లి: రెవెన్యూ కార్యాలయంలో.. తహసీల్దార్ రంగారెడ్డి తదితరులు



తలకొండపల్లి: సింగిల్‌విండో కార్యాలయ ఆవరణలో.. పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి తదితరులు



కడ్తాల్: పోలీస్‌స్టేషన్‌లో సీఐ శివప్రసాద్ తదితరులు



ఆమనగల్లులో విద్యార్థుల ప్రదర్శన



ఆమనగల్లులో.. సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్



ఇబ్రహీంపట్నం: క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు



ఇబ్రహీంపట్నం: న్యాయస్థానంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి తదితరులు

పేదలకు భూములు పంచాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జాన్ వెస్లీ



సమావేశంలో మాట్లాడుతున్న జాన్ వెస్లీ

తలకొండపల్లి: ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంపిణీ చేయాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, వర్గ సభ్యుడు జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. నిరు పేదలపై పెట్టిన కేసులు ఎత్తి వేయాలని, అసైన్డ్‌మెంట్ చట్టాలను నిర్వీర్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మండల పరిధి ఖానాపూర్‌లో పార్టీ మండల కార్యదర్శి కుర్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఖానాపూర్ గ్రామ శివారు సర్వే నంబర్లు 16,18,20లో ఉన్న 24 ఎకరాల 20 గుంటల ప్రభుత్వ అసైన్డ్ భూమిని నిరుపేదలకు పంపిణీ చేయాలన్నారు. కొందరు ఆ స్థలాలను పట్టా భూములుగా మార్చి విక్రయిస్తున్నారని ఆరోపించారు. సంబంధిత ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కబ్జాకోరులతో పాటు వారికి సహకరిస్తున్న అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందులో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆర్.వెంకట్ రాములు, జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి, వర్గ సభ్యుడు ఆంజనేయులు, ఆమనగల్లు ఏరియా కన్వీనర్ వెంకటయ్య, కుర్మయ్య, శివశంకర్, చెన్నయ్య, పెంటయ్య, కిషోర్, సుధాకర్, బాలమణి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగ్స్ పంపిణీ



దాసర్లపల్లిలో విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న కరుణాకర్‌రెడ్డి

కందుకూరు: మండల పరిధిలోని దాసర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో గురువారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామానికి చెందిన జంబుల కరుణాకర్‌రెడ్డి వందమంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వేద పండితుడు రాజుశర్మ, మాజీ సర్పంచ్ దేవేందర్, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు ఇందిర, నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

టై, బెల్టుల అందజేత

మండల పరిధి నేదునూరు జిల్లా పరిషత్ పాఠశాల చిన్నారులకు మాజీ సర్పంచ్ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో టై, బెల్టులు అందజేశారు. ఇందులో హెచ్ఎం శ్రీనివాస్‌శర్మ, ఉపాధ్యాయులు విజయ్‌మోహన్ రెడ్డి, వెంకటేశం, గ్లోరీ, శాంతాకుమారి, కౌసల్య, కృష్ణ, కరుణాకర్, సురేశ్‌శర్మ, ఎండీ అబ్దుల్లా, ఎండీ బషీర్, నాయకులు రాకేశ్‌గౌడ్, కుమార్ ఉన్నారు.

ముచ్చర్లలో..

ముచ్చర్ల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వార్డు మాజీ సభ్యుడు మహేందర్ ఐడీ కార్డులు, టై, బెల్టులు అందజేశారు. బడి అభివృద్ధికి రూ.11 వేల నగదును హెచ్ఎం గోవర్ధన్‌రెడ్డికి అందజేశారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

ఎమ్మెల్యే కాలె యాదయ్య



బాధితులకు ఎల్ఓసీ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, నాయకులు

చేవెళ్ల: ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరమని, ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఎంతగానో మేలు చేస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయం వద్ద ఆయన గురువారం పలువురికి ఎల్ఓసీ పత్రాలను అందజేశారు. చేవెళ్ల మండలంలోని దామరగిద్ద గ్రామానికి చెందిన నర్సింలుకు రూ.2.50లక్షలు, నవాబుపేట మండలం పులుమామిడి గ్రామానికి చెందిన పి. మాణిక్యానికి రూ.2.50లక్షలు, మొయినాబాద్ మండలంలోని చిన్న మంగళారం గ్రామానికి చెందిన డానియల్‌కు రూ.1లక్ష సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరయ్యాయి. ఇందులో నాయకులు వీరేందర్‌రెడ్డి, డి.వెంకట్‌రెడ్డి, ఆగిరెడ్డి, కృష్ణారెడ్డి, రాములు, శైలజ, సమత, యాదయ్య, టి.శ్రీను, శ్రీకాంత్, పెంటయ్యగౌడ్, రవీందర్‌రెడ్డి, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

రక్తదాన శిబిరం

మొయినాబాద్: మండల పరిధిలోని చిలుకూరులో మండల పాస్టర్స్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం దాతలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రసాద్(ఇమానుయేల్), ఉపాధ్యక్షుడు దయానంద్, కార్యదర్శి సదానంద్, కోశాధికారి ప్రభు, నాయకులు జయవంత్ తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడికి సామగ్రి పంపిణీ

కందుకూరు: మండల పరిధిలోని బాచుపల్లికి చెందిన ప్రభుత్వ ఉద్యోగులు కొందరు ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన సామగ్రి అందజేశారు. గురువారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉద్యోగులు పుస్తకాలు, సౌండ్ బాక్సు, ప్లేట్లు, కార్పెట్స్, ప్రొజెక్టర్ తదితర వస్తువులను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగస్తులను ఉపాధ్యాయులు అభినందించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



బృందావన్ కాలనీ కార్యవర్గాన్ని సత్కరిస్తున్న కాలనీవాసులు

మీర్‌పేట: మీర్‌పేట కార్పొరేషన్ 12వ డివిజన్ న్యూ బృందావన్ కాలనీ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షుడిగా వరికుప్పల వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా రాఘవేందర్, కోశాధికారిగా వివేక్‌లను నియమించారు. ఈ సందర్భంగా నూతన సభ్యులు మాట్లాడారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం వారిని కార్పొరేటర్ ఇంద్రావత్ రవినాయక్, కాలనీవాసులు ఘనంగా సత్కరించారు.

హిందువులపై దాడులు బాధాకరం

కమ్మెటలో నిరసన ర్యాలీ

చేవెళ్ల: బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు చేయడం బాధాకరమని పలువురు నాయకులు అన్నారు. మండలంలోని కమ్మెట గ్రామంలో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ ఎక్కడ కూడా జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మాధవ్‌గౌడ్, అంజన్‌గౌడ్, గుజరయ్య, రాజు, శశి, గోపాల్, యువకులు పాల్గొన్నారు.

బెల్టు షాపులు తొలగించాలని వినతి

కేశంపేట: గ్రామంలోని బెల్టుషాపులను తొలగించాలని గ్రామ యువజన సంఘం సభ్యులు ఎస్ఐ రాజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి విద్యావతికి బుధవారం వినతిపత్రాలు అందించారు. కేశంపేటలో 24 గంటల పాటు బెల్టుషాపులు కొనసాగడం వలన యువత మద్యానికి బానిసవుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. మద్యం మత్తులో గొడవలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. దుకాణాలను నియంత్రించాలని కోరారు. ఇందులో పవన్‌కుమార్ రెడ్డి, శివాజీ, మురళీమోహన్, అమ్రేశ్ ఉన్నారు.

ప్రజాసేవే 'రాధాకృష్ణ' లక్ష్యం



ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న దశరథ్‌నాయక్

కడ్తాల్: ప్రజాసేవే రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యమని ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. ఆయన కుమారుడు రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని గురువారం మండల పరిధి గ్రామాల్లో దశరథ్ పర్యటించారు. దేవాలయాల నిర్మాణాలు, అభివృద్ధికి విరాళాలు అందజేశారు. గానుగమార్లతండా హనుమాన్ ఆలయానికి రూ.1.01 లక్ష, తుల్జామాత ఆలయానికి రూ.51 వేలు, రేఖ్యతండా సేవాలాల్ జగదాంబ మాత గుడికి రూ.51 వేలు, రావిచేడ్‌లో ఎల్లమ్మగుడికి రూ.51 వేలు, మక్తమాధారం మైసమ్మ ఆలయానికి రూ.51 వేల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కుటుంబ సభ్యులను కోల్పోయి దుఃఖంలో ఉన్న వారి బంధువులను పరామర్శించారు. ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, రైతుబంధు జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, కో ఆర్డినేటర్ జోగు వీరయ్య, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు హరిచంద్, సులోచన, యాదయ్య, వెంకటేశ్, లాయక్‌అలీ, సేవ్యా, మంజుల, గోపాల్, పాండు, రమణ, బాలకృష్ణ, కోట్యా పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి చేయూత

- విరాళాలు, సామగ్రి అందజేసిన దాతలు
- అభినందించిన ఉపాధ్యాయులు
- సర్కారు బడుల బలోపేతానికి ముందుకు రావాలని సూచన



హెచ్ఎంకు విరాళం అందజేస్తున్న దాత విశ్రాంత ఉపాధ్యాయుడు అంజయ్యగౌడ్

చేవెళ్ల: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల చేయూత మరువలేనిదని అంతారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం రామారావు అన్నారు. మండలంలోని అంతారం జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా స్థానిక నాయకులు బడి అభివృద్ధికి తమవంతు సాయంగా విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందన్నారు. గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి, రిటైర్డు ఉపాధ్యాయుడు ఆర్.అంజయ్యగౌడ్ లక్ష రూపాయల విరాళం పాఠశాల అభివృద్ధికి అందజేశాడని చెప్పారు. అదే విధంగా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఎన్.అంజన్‌గౌడ్ పాఠశాల పోడియం అభివృద్ధికి సహకరిస్తానని చెప్పారని, అదే విధంగా మరో నాయకుడు కావలి వెంకటేశ్‌బాబు పాఠశాలకు విద్యావలంటరీ ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన ఆవుల శ్రావణ్‌కుమార్ విద్యార్థులకు షూ, సాక్స్‌లను అందజేశారని చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు దాతలను ప్రత్యేకంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివకుమార్, బుచ్చిబాబు, రాజు, హథీరాం, రేష్మా, హని, హైమావతి, రోజ్‌మేరి, విజయకుమారి, ఉమాదేవి, పాఠశాల కమిటీ చైర్మన్ మానేమ్మ, మాజీ చైర్మన్ మానిక్యం, నాయకులు అంజనేయులు, అంబేడ్కర్, మణికంఠ, విద్యార్థులు, యువకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఉచిత బస్సు సౌకర్యం

గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకునేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు చింపుల సత్యనారాయణరెడ్డి సూచించారు. మండల పరిధి దేవునిఎర్రవల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి సామ రంగారెడ్డి గురువారం లక్ష రూపాయల విరాళం అందజేశారు. మాజీ సర్పంచ్ సామ మానిక్యరెడ్డి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు గొల్లపల్లి, ధర్మసాగర్ గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నందుకు దాతలను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. హెచ్ఎం రాములు, ఉపాధ్యాయుడు వీరయ్య, మాజీ సర్పంచ్‌లు అంజయ్య, శ్యామలయ్య, మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

బీరువా, కుర్చీల అందజేత



షాద్‌నగర్‌రూరల్: పాఠశాలకు బీరువా, కుర్చీలను అందజేస్తున్న వెంకటేశ్వరరావు

షాద్‌నగర్‌రూరల్: మున్సిపల్ పరిధి సోలీపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు పంతులు బీరువా, కుర్చీలను అందజేశారు. పాఠశాల రికార్డులు భద్రపరుచుకునేందుకు బీరువా, ఉపాధ్యాయులు కూర్చోడానికి కుర్చీలు అవసరమని ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ కోరడంతో.. వెంకటేశ్వరరావు బీరువా, కుర్చీలను అందజేశారు. విద్యార్థుల అభివృద్ధికి, మౌలిక వసతులు కల్పించేందుకు తమవంతు సహాయ సహకారాలను అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.